# టమాటా రైతు సోదర సోదరిమణులకు సూచనలు

## టమాటా పంటలో బూడిద తెగులు గుర్తించుట మరియు నివారణ



1. ఆకులపై లేత ఆకుపచ్చ - పసుపు మచ్చలు



2. ఆకు క్రింద భాగాన బూడిద పెరుగుదల



3. ఆకులపై వలయకారపు మచ్చలు



4. మొక్క దిగువభాగాన సోకినా తెగులు

**కనిపించె లక్షణాలు:** ఈ తెగులు ఆశించిన ఆకుల పైన

1. మొదట లేత ఆకు పచ్చ నుంచి మెరుపుతో కూడిన పసుపు రంగు మచ్చలు కనపడటం దీని ప్రధాన లక్షణం.
2. ఆకు క్రింది వైపున తేలిక పాటి బూడిద వంటి పదార్థం పెరగటం గమనించవచ్చును.
3. వీటి మధ్యలో కొన్ని సందర్భాలలో చనిపోయిన కణాలతో కూడిన వలయాకారపు ఉంగరాలు ఏర్పడవచ్చును.
4. సాధారణంగా, దిగువ ఆకులు మొదట ప్రభావితం అవుతాయి, తరువాత వ్యాధి మిగతా మొక్క భాగాలకు సోకుతుంది.
5. అనుకూల పరిస్తితులున్నప్పుడు ఆకుల రెండు వైపులా ఈ శిలీంధ్రపు బీజాలు కలిగిన పెరుగుదల గమనించవచ్చును.
6. తీవ్రంగా తెగులాసించిన ఆకులు చనిపోతాయి. కానీ చాలా మట్టుకు రాలవు.
7. బూడిద తెగులు వేసవి కాలం చివరిలో ఎక్కువగా దాడి చేస్తుంది. ఆరోగ్యకరమైన చిన్న మొక్కలలో కంటే పాత మొక్కలపై ఎక్కువగా ఉంటాయి.

**అనుకూలమైన పరిస్థితులు:**

1. పగటిపూట పొడిగా మరియు రాత్రిపూట చల్లగా మరియు గాలిలో తేమ శాతం ఎక్కువునప్పుడు
2. 26 oC ఉష్ణోగ్రత మరియు గాలిలో తేమ శాతం 70-80% ఉన్నప్పుడు
3. ఆకుల మీద నీటి బిందువులు ఈ తెగులను ఉద్రితం చేస్తాయి.
4. మొక్కకి మొక్కకి మధ్యన దూరం తగ్గినపుడు
5. అధిక నత్రజని ఎరువులని వాడినప్పుడు వ్యాధి ఉదృతి పెరుగుతుంది.

**పంట నష్టాలు:** ఈ వ్యాధి తీవ్ర దశలో ఆకులు రాలిపోతాయి మరియు టమాటా కాయలు పక్వ కాలం కన్నా తొందరగా పండిపోతాయి. ఆకులూ రాలిపోవడం వలన ఎండ నేరుగా కయపై పడి పండ్లపై తెల్లటి మచ్చలు ఏర్పడడానికి కారణమవుతుంది. దీనివలన పంట దిగుబడి నష్టాలు 50% వరకు ఉండవచ్చు.

**నివారణ:**

1. మొక్కకి మొక్కకి మధ్య దూరం 60 సెం. మీ ఉంచి, ఒక ఎకరానికి సుమారుగా 6000 నుండి 7000 మొక్కలు ఉండేలా నాటుకోవాలి.
2. తెగులు లక్షణాలు కనిపించిన వెంటనే తెగులు సోకిన ఆకులను తీసివేసి ఒక కాగితపు కవర్లో వేసి వెంటనే ఈ ఆకులను పంట లేని ప్రాంతంలో లోతులో పూడ్చేయాలి లేదా నాశనం చేయాలి.
3. మొక్క క్రిందున్న ఆకులను తీసివేయడం ద్వారా తెగులు సోకిన ఆకులను తగ్గించడమే కాకుండా మొక్క క్రింద గాలి ప్రసరించడానికి వీలవుతుంది.
4. తెగులు లక్షణాలు కనపడిన వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి. ఒకసారి తెగులు పంటంతా వ్యాప్తి చెందితే, బూడిద తెగులను నియంత్రణ చేయడం కష్టం.
5. ఈ తెగులు నివారణ కొరకు – గంధకం (సల్ఫర్) 80% WP ను 2గ్రా/ లీటరు నీటికి కలిపి లేదా మైక్లోబుటానిల్ 10% WP ని 1 ml/లీటరు నీటికి కలిపి లేదా బ్యుపిరిమేట్ 25% EC ను 4 ml/లీటరు నీటికి కలిపి మొక్క క్రిందున్న ఆకులు మరియు ఆకు క్రింది భాగం పూర్తిగా తాడిపేటట్లు పిచికారి చేసుకోవాలి. దీనివలన తెగులు నివారణ చేయవచ్చును.
6. పుల్లటి మజ్జిగ ద్రావణాన్ని లేదా ఒక లీటర్ ఆవు పాలను 10లీటర్ల నీటిలో కలిపి పంటపై పిచికారీ చేయాలి.
7. పంట మార్పిడిని ఆచరించాలి.

# టమాటా రైతు సోదర సోదరిమణులకు సూచనలు

## టమాటా పంటలో బూడిద తెగులు గుర్తించడం

1.



ఆకులపై లేత ఆకుపచ్చ - పసుపు మచ్చలు

2.



ఆకు క్రింద భాగాన బూడిద పెరుగుదల

3.



ఆకులపై వలయకారపు మచ్చలు

4.



మొక్క దిగువభాగాన సోకినా తెగులు